



అనుదినం... జనస్వరం
ఖమ్మం- భద్రాద్రి కొత్తగూడెం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
08 పేజీలు | శనివారం 28 అక్టోబర్ 2023 | www.navatelangana.com

## బీఆర్ఎస్‌తోనే...
# 'పాలేరు'కు మోక్షం



- మీలో ఒక్కడైన కందాల ఉండటం మీ అదృష్టం
- నరంలేని నాలుక మారొచ్చు...సత్యం మారుదుగా..!
- బీఆర్ఎస్ రాకముందు పాలేరును కర్మానికి వదిలేశారు..
- ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- మీ పాలేరు బిడ్డను...మీలో ఒక్కడినైన నన్ను గెలిపించండి : కందాల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ కూసుమంచి:

"భక్త రామదాసు ప్రాజెక్టుతోనే పాలేరుకు మోక్షం...ఎవరివల్ల ఇది వచ్చిందో మీకు తెలుసు. బీఆర్ఎస్ రాకముందు కర్మానికి వదిలేశారు. ఒకప్పుడు ఎండిపోయిన చెక్‌డ్యాంలు, చెరువులు ఇప్పుడు నిండి కనబడుతున్నాయి. ఇప్పుడు 45 ఏళ్ల కరువు కాటకాలు తొలగాయి. నరం లేని నాలుక కాబట్టి మాట మార్చవచ్చు..సత్యం మారదు

మిగతా 3లో...

## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు

- వానాకాలం ధాన్యం కొనుగోలు చేపట్టాలి
- జిల్లాలో రెండు లక్షల మెట్లు ధాన్యం అంచనా
- 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- వ్యవసాయ అధికారులకు కలెక్టర్ అదేశం

నవతెలంగాణ-పాల్వంచ




రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ సంస్థ ఆధ్వర్యంలో వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డీఆర్డీఓ సహకార శాఖ జీసీసీ మార్కెటింగ్ వ్యవసాయ తూనికల కొలతల రైస్ మిల్లర్స్ రవాణా అసోసియేషన్స్ సభ్యులతో వానాకాలం ధాన్యం కొనుగోలపై సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనాతో 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదరపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఆరోగ్యాలను శ్రమించి రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతుల ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, బి గ్రేడ్ రకం రూ.2183గా మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు పొట్టు, మట్టి లేకుండా శుభ్రపరిచి ఒకే కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. బుకింగ్ చేసిన ప్రకారం రైతులు

మిగతా 3లో...

## హస్తం' సెకండ్ లిస్టులో ముగ్గురు

- పాలేరు పొంగులేటి, ఖమ్మం తుమ్మల, పినపాక పాయం
- ముందే స్పష్టతనిచ్చిన 'నవతెలంగాణ'

3లో...









## ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-అశ్వాపురం

ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మొండికుంట గ్రామానికి చెందిన ఎడ్ల సంతోష్ రెడ్డి (32) అదే గ్రామానికి చెందిన కందిమల్ల శ్రీధర్ రెడ్డి(37) ద్విచక్ర వాహనంపై భద్రాచలం వైపు వెళుతుండగా అదే మార్గం నుండి మొండికుంట వైపు

3లో...

నవతెలంగాణ

ఖమ్మం

శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com




## ప్రమాదంలో గాయపడిన గిరిజన సంఘం నేతకు పరామర్శ

**నవతెలంగాణ-కారేపల్లి**

తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు, సీపీఎం నాయకులు అజ్మీర శోభన్‌నాయక్ శుక్రవారం రోడ్డు ప్రమాదం గాయపడ్డారు. ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శోభన్‌నాయక్‌ను సీపీఎం



జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా కృష్ణలు పరామర్శించారు. శోభన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టీ.మదన్‌సింగ్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

## ఆలయం మూసివేత

**నవతెలంగాణ-ఎర్రుపాలెం**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం చంద్ర గ్రహణం కారణంగా శనివారం మధ్యాహ్నాం నుండి మూసి వేయనున్నట్లు పర్యవేక్షకురాలు విజయ కుమా రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీన చంద్ర గ్రహణం ఉన్న కారణంగా శనివారం మధ్యాహ్నాం 3 గంటలకు దేవాల యములలోని దేవతా మూర్తులకు మహా నివేదన చేసిన అనంతరం ఆలయం ద్వార బంధన చేసి తిరిగి ఆదివారం ఉదయం 9 గంటలకు భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తులు దీనిని గమనించాలని కోరారు.

## రాగమయికి కాంగ్రెస్ టికెట్ రావాలని పూజలు

**నవతెలంగాణ-కల్లూరు**

సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మట్టా రాగమయి దయానంద్‌కి కాంగ్రెస్ పార్టీ టికెట్ రావాలని, అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరం దేవాలయంలో శుక్రవారం స్వామీ వారికీ 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగం ప్రభాకర్, ఏనుగు సత్యం, భూక్యా శివ కుమార్, తురబ్ ఆలీ, పరిమి భరత్, కొండపల్లి మురళి పాల్గొన్నారు.

## కంప్రెషర్, ఓనర్, అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

**నవతెలంగాణ-ఖమ్మం**

నగరంలోని 58వ డివిజన్ బీసీ కాలనీ రోడ్‌లోని ఖమ్మం జిల్లా కంప్రెషర్, ఓనర్, అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, మహమ్మద్ జావిద్, కొత్త సీతారాములు, పొదిల రవి కుమార్, సాదు రమేష్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు బండారు నరేష్, వేముల సీతక్క, కమర్తపు మురళి, చావా నారాయణరావు, జంగం భాస్కర్, కొప్పెర ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లోని ప్రభాత్ టాకీస్ వద్ద శ్రీ సీతారామచంద్ర స్వామి (రామాలయం) ఆలయ పునర్నిర్మాణం కోసం శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ..స్వామివారి ఆశీస్సులతో భూమిపూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కురాకుల నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మాం, వేమలపల్లి వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణమూర్తి, శ్రీ శంగేరి శంకరమఠం ధర్మాధికారి సర్వదేవభట్ల అనంతరామం, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**నవతెలంగాణ-వైరా**

వైరా అసెంబ్లీ నియోజక వర్గం 115 (ఎస్‌టీ) కి సంబంధించిన ఈవీఎం లను వైరా మధిర రోడ్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచారు. ఆ రూంలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ పరిశీలించారు. వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వైరాలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రోడ్లపై బారికేడ్లను, సీఆర్‌పీఎఫ్ బందోబస్తు, సీసీ కెమెరాలు, టెలివిజన్, అగ్ని ప్రమాద నిరోధక మార్గాల ఏర్పాట్లు పరిశీలించారు.

## బీఆర్ఎస్ గడపగడపకు ప్రచారం

**నవతెలంగాణ-తల్లాడ**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలోని రెండో వార్డులో గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచారం చేస్తూ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ డీ.భద్రరాజు, పట్టణ అధ్యక్షులు జీవీఆర్, సోషల్ మీడియా అధ్యక్షులు ధూపాటి నరేష్ రాజు, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తేళ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తాళ్లూరి హరీష్ బాబు**

**నవతెలంగాణ-చింతకాని**

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వారియర్స్ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ కన్వీనర్ తాళ్లూరి హరీష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం చింతకాని మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు అలవాల వెంకట నరసయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సోషల్ మీడియా విభాగం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రం అభివద్ధిలో లింగాల కమల్‌రాజు తనదైన ముద్ర వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామస్థాయిలో సోషల్ మీడియా వారియర్స్ కీలక పాత్ర పోషించి లింగాల కమల్ రాజు గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డేవిడ్, మట్టా సైదా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కొనసాగాలంటే సండ్రని గెలిపించాలి

**చంద్రుపట్ల బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**

**నవతెలంగాణ-కల్లూరు**

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యని భారీ మెజార్టీతో గెలిపంచాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వలభనేని రవి ఆధ్వర్యంలో బీసీ కాలనీ ఏరియాలలో ఇంటింటి



ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలోనూ ఇప్పుడు జరుగుతున్న అభివద్ధి నిరంతరం సాగాలంటే రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా నవంబర్ ఒకటవ తేదీన కల్లూరులో నిర్వహించే కేసీఆర్ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డపునేని రవి, పైల్ల రాధాకష్ణ, బీసీ నాయకులు పైళ్ళ రామారావు, రాయల రామారావు, రాయల రమేష్, కోలా శ్రీను, తిప్పారెడ్డి రామకృష్ణ, తిప్పారెడ్డి గోపాలరావు, బోగిన బోయిన గోపాలరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-చింతకాని**

గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దేశంలోనే అతి పెద్ద ప్రముఖ వ్యాపార సంస్థ అయినా టాటా ఇటీవల పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ 2023-24 సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇటీవల నిర్వహించారు. వ్యర్థాలను తగ్గించడానికి, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి మీరు అనుసరించగల 5 అలవాట్లు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన పండగ లోహిత్, ద్వితీయ స్థానం సాధించిన రౌతు మోనా వర్ష, తతీయ స్థానం సాధించిన యరదేశి మానసకు బంగారు, వెండి, కంచు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన మంద నిరోషా, ద్వితీయ స్థానం సాధించిన పెంటి చంద్ర వరుణ్, తతీయ స్థానం సాధించిన మంద విష్ణుకు పతకాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడెపూడి కిరణ్, ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, టాటా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహారావు కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-తల్లాడ**

నరసింహారావుపేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు ఇటీవల మృతి చెందారు. శుక్రవారం వారి కుటుంబాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాల్పేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని సంతకాల సేకరణ

**నవతెలంగాణ-మధిర**

దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర పేదలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను, అరికట్టాలని, రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి అందించటానికి జరిగే సంతకాల సేకరణ మధిర మండలం తొర్లపాడు ఎస్సీ కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, కెవిపిఎస్ కమిటీల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు పల్లెకంటి విల్సన్, మహేంద్ర, నాగేశ్వర్, నాగయ్య, స్వామి, సంతోషం, నాగేంద్రం, జ్యోతి మార్తామ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

**కారేపల్లిలో పర్యటించిన విజయబాయి**

**నవతెలంగాణ-కారేపల్లి**

కష్టజీవుల కష్టానికి గుర్తింపు ఇచ్చి పేదల జీవితాల్లో వెలుగు నింపేది కాంగ్రెస్ మాత్రమేనని కాంగ్రెస్ వైరా నియోజవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి అన్నారు. మాధారం, గోవింద్‌తండా గ్రామాల్లో బానోత్ విజయబాయి పర్యటించారు. మాధారం డోలమైట్ మైన్స్ ఉద్యోగులు, ఐఎన్‌టీయుసీ నాయకులతో సమావేశమైనారు. కార్యక్రమంలో మధారం సర్పంచ్ అజ్మీర నరేష్ కుమార్, వీఎస్‌పీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను పాల్గొన్నారు.

# పలువురు పుర ప్రముఖులను కలిసిన పువ్వాడ

**నవతెలంగాణ-ఖమ్మం**

ఖమ్మం నగరంలోని పలువురు పుర ప్రముఖులు దండా గురవయ్యా, దండా సత్యవతి, దొండపాటి వెంకటేశ్వర్లు, కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, పంది హనుమంత్‌రావు కుటుంబం, బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, ఆళ్ళ సత్యనారాయణ, దిరిశాల వేంకటేశ్వరరావు, కమతం రామారావు, కొండేటి గోపి, డాక్టర్ బత్తుల సరోజ, జానకి రామయ్య కుటుంబం, రెమిడీచర్ల మాధవరావు-లీలావతి దంపతులు, పొట్రు వేణుగోపాల్, తుళ్ళూరు రామారావు, ఏ.మురళీధర్‌రావు ఉషా రాణి దంపతులు, బండ్ల సత్యనారాయణ-సరోజినీ కుటుంబం, కమతం రామకష్ణా, చింతల వెంకన్న, కర్నాటి సంధ్య, సుధాకర్, రామా కోటయ్య కుటుంబాలను శుక్రవారం ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రానున్న ఎన్నికల్లో



తనకు పూర్తి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, కురాకుల వలరాజ్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, వల్లభనేని రామారావు, కాటా సత్యనారాయణ, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

**తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ తనయుడి ప్రచారం**

ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ వారి తనయుడు డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్ శుక్రవారం సర్దార్ పటేల్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్, వివిధ క్రీడాకారులను కలిసి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధిని కొనసాగించటానికి కార్ గుర్తుపై ఓటు వేసి మళ్ళీ అజయ్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యువజన్ నాయకులు సరిపూడి సతీష్, పోట్ల శ్రీకాంత్, పునుకొల్లు పృథ్వి, కూరాకుల వెంకటేశ్వర్లు, సరిపూడి గోపి సందేశ్, వల్లభనేని సాయి, సరిపూడి వెంకటేశ్వర్లు, లగడపాటి నవీన్, వలి, సామినేని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**12వ డివిజన్‌లో మంత్రి సతీమణి ప్రచారం**

ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ, నాగేశ్వరరావు అధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకురాలు బచ్చు బిందు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇంఛార్జి కోల్లు పద్మ, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీన, నగర యత్ అధ్యక్షులు దేవబక్తుని కిషోర్ పాల్గొన్నారు.

# కొమరం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి

### టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం



బ్రిటిష్ దొరలను గడగడలాడించిన మన్యం పులి కొమరం భీం స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు నిర్మించాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మారాయిగూడెం గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ 83వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా భీం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసి హక్కుల చట్టాలను కాలరాస్తు ఈ మధ్యకాలంలో నూతన అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చిందని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 3ని ఆర్డినెన్స్ ద్వారా రూపకల్పన చేయాలని అన్నారు. కొమరం భీం జల్ జంగిల్ జమీన్ హమారా అంటూ ఆనాటి నిజం సర్కార్‌ని ఎదిరించిన గోండు వీరుడు స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరతరాలుగా అడవిని నమ్ముకుని బ్రతుకుతున్న ఆదివాసీల సాగు చేస్తున్న వారందరికీ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు. ఆదివాసి హక్కుల జోలికొస్తే కేంద్రాల్లో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికైనా ఆదివాసీల అందర్నీ ఐక్యం చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తోడం తిరుపతిరావు, కారం జోగయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, సొంది ముదిరాజ్, ముత్తయ్య, చిన్నబ్బీ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత మణుగూరు సివిల్ లెవెన్

- బహుమతులు అందజేసిన డీఎస్పీ

నవతెలంగాణ-మణుగూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించిన దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ నేటితో ముగిసింది. గత పది రోజులుగా ఉత్కంఠ బరితంగా సాగిన టోర్నిలో మణుగూరు సివిల్ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో నియోజకవర్గం నలుమూలల నుంచి 30 జట్లు పాల్గొన్నాయి. తుది పోరులో బయ్యారం పోలీస్ టీం వర్సెస్ మణుగూరు సివిల్ 11 జట్లు తలపడగ చివరి వరకు ఉత్కంఠ భరింతంగా సాగిన పోరులో మణుగూరు సివిల్ లెవన్ జట్టు విజేతగా నిలిచింది. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి డీఎస్పీ రాఘవేందరరావు పాల్గొని విజేతకు రూ.20016లు, రన్నరప్‌గా నిలిచిన బయ్యారం పోలీస్ జట్టుకు రూ.10016 బహుమతులను బుస్సీ తులసమ్మ జ్ఞాపకార్థంగా వారి మనవళ్లు బుస్సి మణి కిరణ్, సాయి కిరణ్‌లు ప్రధానం చేశారు. ఈ అవార్డులు డీఎస్పీ చేతుల మీదుగా అందించారు. రెండో బహుమతిని బుస్సి శ్రీనివాసరావు అందించారు. ఈ క్రీడాపోటీలకు మేనేజ్మెంట్‌కి అచ్చా వెంకన్న రూ.10,000 సహాయం అందించారు. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఎన్ఆర్ఐ కునారపు ప్రసాద్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ టోర్నికి కునారపు సత్యనారాయణ మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు ప్రధానం చేసినారు. డీఎస్పీ, ఏడూళ్ళ బయ్యారం సీఐ శివప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పంచాయతీ పెద్దలు కోలేటి భవాని శంకర్, బుస్సి శ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపారవేత్త పి.వి చారి, గొగ్గల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## నేషనల్ హై వే పనులు పూర్తికాకపోవడానికి కారణం ఎవరు...?

- ముర్రేడు రెండవ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు...?
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

రాజకీయాలలో పాతతరం నాయకులు ఉండడం వల్లే మూస ధోరణిలో కొత్తగూడెం అభివృద్ధి మూలన పడిందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి, అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఎంజీ రోడ్డు నుంచి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ ఎక్కడైనా నేషనల్ హైవే పనులు చేపడితే సంవత్సర కాలంలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కొమరం భీమ్ వర్ధంతి

నవతెలంగాణ-పినపాక

జల్, జంగిల్, జమీన్ అని నినాదించి ఆదివాసీల హక్కులకోసం అలుపెరగని పోరాటం చేసి వీర మరణం పొందిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర అన్నారు. శుక్రవారం కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఈ. బయ్యారం క్రాస్ రోడ్డులో గల కొమరం భీం విగ్రహంకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, ఆదివాసీ సేన మండల కన్వీనర్ సోలం వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## 'భద్రత సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తిని సాధించాలి'

నవతెలంగాణ-ఇల్లందు



బొగ్గుబావుల్లో భద్రత సూత్రాలను ఎల్లప్పుడు పాటిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తనిఖీ బృందం కన్వీనర్ అండ్ జీఎం (ఎడ్యుకేషన్) ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం తనిఖీ బృందం జెకె 5 ఉపరితల గనిలో పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేశ్వరరావు, జీఎం సేఫ్టీ(రీజియన్) జి.కుమార స్వామి, ఏరియా జీఎం జాన్ ఆనంద్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు రాజమల్లు, సంకర రావు, బాలాజీ నాయుడు, పోశామల్లు తోపాటు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, క్రిష్ణ మోహన్, సదానందం మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా భద్రత అధికారి పి.శ్రీనివాసు, పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎం.చిన్నయ్య ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఆర్ఎంపీలు వైద్యం చేస్తే చర్యలు

### వైద్యాధికారి పుల్లారెడ్డి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఆర్ఎంపీలు పరిమితి మించి వైద్యం అందిస్తే చర్యలు తప్పవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పుల్లారెడ్డి హెచ్చరిక చేశారు. శుక్రవారం లక్ష్మీనగరంలో గ్రామంలో గల ప్రైవేట్ ల్యాబ్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. శ్రీ వెంకటేశ్వర ల్యాబ్‌కు సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో ల్యాబ్‌ను మూనిసివేయాలని సూచించారు. సోమవారం వరకు అనుమతి పత్రాలు తెచ్చుకోని ఎడల ల్యాబ్‌ను సీజ్ చేస్తామన్నారు. అదేవిదంగా ఆర్ఎంపీలు సైదులు, నరేందర్‌లను తనిఖీ చేశారు. వారి వద్ద యాంటీబయాటిక్ ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్‌లను గుర్తించి వాటిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ సొంత డబ్బులతో అమలు చేయాలని ఒత్తిడి తేవడం సరికాదు

నవతెలంగాణ-దమ్మపేట



సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమును సొంత డబ్బులతో అమలు చేయాల్సిందేనని స్కూల్ ఎడ్యుకేషన్ ఉన్నత అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి తెచ్చి బలవంతంగా పాఠశాలలో వండించటం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సీఐటీయూ మండల విస్తృత సమావేశం మందలపల్లి సీఐటీయూ కార్యాలయంలో ఈశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ బ్రేక్ఫాస్ట్ స్కీమ్ పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చింది కాదని కేవలం ఎన్నికల్లో ఓట్లు రాబట్టాలన్న ఉద్దేశంతోనే తీసుకొచ్చిందని అన్నారు. ఇప్పటికే ప్రతి పాఠశాలలో గుడ్లు, వంట, వేతనాలు బిల్లులు గత ఆరు, ఏడు నెలలు నుండి విడుదల చేయకుండా వంట కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సత్యవతి, శ్రీలత, జయ, సుగుణ, కృష్ణవేణి, ఆమని, దేవి, వెంకటమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ జీఎం సమీక్షా సమావేశం

**భద్రాచలం :** ఐటీడీఏ సమావేశం హాలులో గిరిజన సహకార సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐదు సొసైటీల సిబ్బందితో జీసీసీ జనరల్ మేనేజర్ వి.సీతారాం నాయక్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. భద్రాచలం డివిజన్ నందు అపారమైన ముష్టి గింజల దిగుబడి ఉన్నదని నవంబర్ నెలలో మొదలవుచున్నదని ఇతర అటవీ ఫలసాయముల దిగుబడి గురించి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి ముష్టి గింజలను మధ్య దళారుల నుండి కాపాడి జిసిసి కొనుగోలు చేసేందుకు, గిరిజనులకు గిట్టుబాటు ధరకు చెల్లించేందుకు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం జీసీసీ డివిజనల్ మేనేజర్ విజయ్ కుమార్, ఫైనాన్స్ జీసీసీ పి.సత్యనారాయణ, రాష్ట్ర జీసీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి.దీప్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ కుటుంబాన్ని పరామర్శించిన రేగా

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఆళ్ళపల్లి మండలం పాతూరు గ్రామ పంచాయతీ కారోబార్ గొగ్గెల చలపతి (32) ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆళ్ళపల్లిలో పర్యటించిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అనుచరుల ద్వారా విషయం తెలుసుకుని మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ విప్ మర్కోడు గ్రామంలో మణి కుమార్ అనూషల రిసెప్షన్‌కు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ రానున్న ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ఎంపీపీ కోంద్రు మంజు భార్గవి, పీఏసీఎస్ చైర్మన్ రామయ్య, బారాస నాయకులు భవానీ శంకర్, నరసింహారావు, బాబా, వెంకటేశ్వర్లు, వి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని సందర్శించిన ఎస్పీ వినీత్ జీ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

సుమారు రెండు కోట్ల రూపాయలతో అధునాతన సదుపాయాలతో నిర్మించి ఇటీవల ప్రారంభించిన నూతన పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ వినీత్ జీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అయన ములకపాడు గ్రామంలో నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణం పనులు పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల దృశ్యా సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల వివరాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అక్రమ నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఆయన వెంట సిఐ దోమల రమేష్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని దుర్గా టాకీస్ (ఓల్డ్ డిపో) దగ్గర టీ అమ్ముకునే కూలి లైన్ కు చెందిన బిక్కుమల్ల ఉమను ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ కాలు విరిగి రోడ్ పై పడి ఉండగా ప్రజలు గుమ్ము కూడి చూస్తూ ఉండగా, అటుగా వెళ్ళుతున్న డాక్టర్ జీఎస్ఆర్. చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి ఆ దృశ్యాన్ని చూచిన వెంటనే ఆటో మాట్లాడి, గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కరుణాకర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ కో-ఆర్డినేటర్ మోదుగు జోగారావు, గాయపడిన మహిళా కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

## ప్రభుత్వ హాస్పటల్లో కాన్పులు చేయించుకోండి

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ప్రభుత్వ హాస్పటల్లోనే కాన్పులు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిరీష అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మెడికల్ డిపార్ట్మెంట్ అధికారి డాక్టర్ సమీకృతతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక, తన్మయితో కలిసి ల్యాబ్, ఫార్మసీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ గర్భిణీలు ప్రభుత్వ హాస్పటల్ మాత్రమే కాన్పులు చేయించుకోవాలని, గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అదేవిధంగా విశ్రాంతి ఎక్కువ తీసుకోవాలని చూసించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శారారాణి, హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్‌యస్ నాగేశ్వరావు, ప్రసాద్, కళ్యాణ్, ప్రేమలత, సిబ్బంది శంకర్, లక్ష్మి ఆశావర్కర్ల పాల్గొన్నారు.



## సీఎం ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీవీ

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా సుధిమల్ల వద్ద జరుగుతున్న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్టాడుతూ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గెలుపు కోసం ప్రజా ఆశీర్వాద సభ నవంబర్ ఒకటో తారీకు నాడు జరగనుందని తెలిపారు. లక్ష మందితో నిర్వహించే సభకు ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా ఉండేందుకు అనేక ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మెట్ల కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్ కుమార్, పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్, పేసా చట్టం అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి ఆశీర్వదించి గెలిపించండి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి**

**హరిప్రియ ప్రచారం**

**నవతెలంగాణ-కామేపల్లి**

మరోసారి ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ సుడిగాలి పర్యటన చేసి గడపగడపకు ప్రచారం చేశారు. హరిప్రియకు కామేపల్లి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కామేపల్లి మండలంలోని మద్దులపల్లి, సుఖితాండ, నారాయణపురం, శాతన గూడెం, జగన్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కోలాటం బందంతో భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి ప్రచారం నిర్వహించడంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ ఆ అభివద్ధి చేశాను.. ఆశీర్వదించండి.. మరోసారి అభివద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమ గెలుపుకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానో సునీత రాందాస్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, ఎంపీటీసీ సామా మోహన్‌రెడ్డి, గబురు నాయక్, మాజీ సర్పంచ్ రాకేష్ రాంబాబు, కేళోత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు**

కామేపల్లి మండల పరిధిలోని బాసిదినర్ గ్రామపంచాయతీలో గల పూసలతండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ అభివద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ అందరికీ అండగా ఉంటానని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానో సునీత రాందాస్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, ఎంపీటీసీ గబురు నాయక్, మాజీ సర్పంచ్ రాకేష్ రాంబాబు కేళిత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

**నవతెలంగాణ-మధిర**



మధిర ఎమ్మెల్యేగా ఒక అవకాశాన్ని ఇస్తే మీ సేవకుడిగా పని చేస్తానని, అందుబాటులో ఉండే నాయకుడు కావాలో హైదరాబాదులో ఉండే నాయకుడు కావాలో ఒక్క నిమిషం ఆలోచించు కోవాలని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. మధిర పట్టణ పరిధిలో ఆయన శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు.

# పథకాలను ఆపాలని చూస్తే... అవే మీకు ఉరితాళ్లవుతాయ్

- ఆపించమంటూ ఈసీకి ఫిర్యాదు చేయడం దుర్మార్గం
- విలేకర్లతో కొత్తూరు, కూసంపూడి, గొర్ల, గాదె



**నవతెలంగాణ-సత్తుపల్లి**

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఆపాలని చూస్తే అదే పెద్ద ఉద్యమంగా మారి మీ మెడలకు ఉరితాళ్లుగా మారతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, బీఆర్ఎస్ రాజకీయ సమన్వకర్త గాదె నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులను హెచ్చరిం చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలను నిలిపి వేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నాయకులు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికిప్పుడే ఎన్నికల కోసం తీసుకొచ్చిన పథకాలు కావన్నారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు ఇలా అనేక పథకాలు పద్ధతి ప్రకారం సజావుగా అమలు కావడానికి అవన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. అమలవుతున్న పథకాలను ఆపే ముచ్చటే లేదన్నారు. అంతా తెలిసి ఇంకా ఆపాలని కాంగ్రెస్ నాయకులు భావిస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుతాయని, పంటలు వేసే ముందు ప్రభుత్వ పెట్టుబడి అందుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఎంతో ధైర్యంగా ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్తు ఒక్క తెలంగాణలో మాత్రమే అమలవుతోందన్నారు. ఇది మేం చెప్పింది కాదని, సాక్షాత్తూ ఆర్‌బీఐ ఇచ్చిన నివేదికని వారన్నారు. నిన్నగాక మొన్న కర్నాటకలో అబద్ధతపు హామీలతో అందలమెక్కిన కాంగ్రెస్ ఆ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు. అక్కడి ప్రజలు, రైతులు కాంగ్రెస్‌ను ఎందుకు నెత్తినెక్కించుకున్నామా అంటూ నిట్టూరుస్తున్నార న్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉచిత విద్యుత్తు పథకంలో 35లక్షల మోటార్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 25వేల కోట్లను ఖర్చుపెట్టడమనేది సామాన్య విషయం కాదన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఎస్కే చాంద్‌పాషా, అద్దంకి అనిల్‌కుమార్, దేవరపల్లి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆదర్శకమ్యూనిస్టు మదారమ్మ

**నివాళ్లర్పించిన నాయకులు సోమయ్య, నున్నా**

**నవతెలంగాణ-కారేపల్లి**



ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తుదిశ్వాస వరకు ఆదర్శకమ్యూనిస్టుగా మాలోత్ మదారమ్మ(70) నిలిచారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం చీమలపాడుకు సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు మాలోత్ మదారమ్మ వయోభార అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. మదారమ్మ మృతదేహాన్ని సీపీఐ(ఎం) నేతలు సందర్శించి భౌతికకాయంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో సీపీఎం పేదల తరుపున చేసిన కూలి, తునికాకు, జీతాలు పెంపు, పోడు పోరాటాల్లో భర్త అమరజీవి మాలోత్ నానునాయక్‌తో కలిసి ఉద్యమించిందన్నారు. భర్త మాలోత్ నానునాయక్‌ను భూస్వామ్య గూండాలు పొట్టన పెట్టుకున్నా అధైర్యపడక పార్టీలో చురుకైన కార్యకర్తగా పయనించారన్నారు. పోడు భూములలో అధికారుల నిర్బంధాలను ఎదిరించి తండాను ఏర్పాటు చేశారని, ఆ తండాకు నానునగర్ అనే పేరు స్థిరపడిందన్నారు. మదారమ్మ కుటుంబం నేటికి ఉద్యమ కేంద్రంగా కొనసాగుతుందని తెలిపారు. మదారమ్మ కుమారులు మాలోత్ హనుమ, అరుణ్ కుమార్‌లను నాయకులు ఓదార్చారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరపటి సీతారాములు, ధారావత్ సైదులు, యనమనగండ్ల రవి, మాలోత్ రామకోటి, మాలోత్ శోభన్, మద్దెల నాగయ్య, పాటి రంగయ్య, కిషోర్, మాలోత్ లక్ష్మి, దస్రునాయక్, స్వామి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే చేరికలు

- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఇష్టపూర్తిగానే బీఆర్ఎస్‌ను వీడాం
- కార్పొరేటర్ విజయనిర్మల దంపతులు
- ఇంకా చాలా మంది వీడతారు

**: మాజీ ఎమ్మెల్సీ బాలసాని**

**నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే భారీగా పార్టీలో చేరుతున్నట్లు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల- శేషగిరి దంపతులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా బైపాస్‌రోడ్డులోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే విజయనిర్మల దంపతులు పార్టీలో చేరారన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. పాకాలపాటి దంపతులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మంగా, న్యాయంగా వ్యవహరించాలన్నారు. తాము ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఇష్టపూర్తిగానే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కార్పొరేటర్ దంపతులు ప్రకటించారు.

**ఇంకా బీఆర్ఎస్‌ను వీడతారు: బాలసాని**

ఇంకా అనేక మంది బీఆర్ఎస్‌ను వీడతారని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. బందిపోట్లు, రౌడీషీటర్లు మాదగ్గర ఎవరున్నారో చూపాలని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశంతో బీఆర్ఎస్ నేతలు పెట్టిన కేసులే తమ పార్టీ నాయకులపై ఉన్నాయన్నారు. ఏం మాట..ఏం భాష మాట్లాడుతున్నారు..? ఇంకా ఎన్నిరోజులో మీ బెదిరింపులు సాగవన్నారు. నెల రోజుల్లో మీ బెదిరింపులకు చెల్లుచీటి తప్పదన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్నారు. ఆనాడు తనపై పోటీ చేసిన పువ్వాడ నాగేశ్వరరావు, తమ్మినేని వీరభద్రం వంటి నేతలు ఏనాడూ ఇలాంటి మాటలు మాట్లాడలేదన్నారు. ఎవరు ఎక్కడైనా పోటీ చేస్తారు...మీ నాయకుడు కేసీఆర్ కరీంనగర్, మహబూబ్‌నగర్, గజ్వేల్, ఇప్పుడు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఇంకా చాలామంది బీఆర్ఎస్‌ను వీడతారని, అదీ నువ్వు ఖమ్మంలో ఉన్నప్పుడే జరుగుతుందని పువ్వాడ అజయ్‌కు సవాల్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావీద్, కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు, నాయకులు సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులకు కొమ్ముకాసే శక్తులను ఓడించండి

**నవతెలంగాణ-సత్తుపల్లి**


మతోన్మాదులకు కొమ్ముకాస్తున్న శక్తులను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాతంత్ర లౌకికవాద శక్తుల గెలుపే ధ్యేయంగా సీపీఐ పనిచేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రజలను మభ్యపెడుతూ, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్న కేసీఆర్‌ను ఈసారి జరిగే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

అనంతరం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ మహమ్మద్ మౌలానా మాట్లాడారు. సీపీఐ జిల్లా నాయకుడు కొమ్మినేని సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు దండు ఆదినారాయణ, శివరామకృష్ణ, మండల కార్యదర్శి తడికమళ్ల యేబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్‌కుమార్, రామలక్ష్మీ, రమేశ్, ఎస్కే రంజాన్, లక్ష్మీ మహదేవ, బింగి నాగవెంకటేశ్వరరావు, పిల్లి బుచ్చాలు, పార్వతి, సైదాబి, అంజమ్మ పాల్గొన్నారు.

# నాయకుల చుట్టే రాజకీయాలు

- ఓటర్ల చెంతకు చేరని పార్టీలు
- కందువాలు మారుస్తున్న నాయకుల ప్రభావం ఎంత

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**



సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఓ పక్క ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి అధికార పార్టీ తీసుకు వెళ్తుంటే అధికారం ఇస్తే ఆరు గ్యారెంటీల పేరుతో ప్రతిపక్షం ప్రజల వద్దకు వెళుతుంది. కానీ భద్రాచలం నియోజవర్గంలో మాత్రం దీనికి పూర్తి భిన్నంగా ఇక్కడ ప్రధాన రాజకీయ పార్టీల వ్యవహార శైలి కనిపిస్తుంది. ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకోవలసిన రాజకీయ పార్టీల అభ్యర్థులు కేవలం నాయకుల చుట్టూ ప్రదర్శనతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. పక్క పార్టీ నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గెలుపు తథ్యమని అంచనాకు వచ్చి, ఇతర పార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షనలు చేస్తున్నారు. ఎన్నికలకు పట్టుమని 30 రోజులకు కూడా లేకపోయినప్పటికీ ఇప్పటికీ ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి కూడా ప్రజల వద్దకు వెళ్లిన దాకాలే కనిపించడం లేదు. కేవలం నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఆ ప్రాంత గ్రామ ఓట్లను బుట్టలో వేసుకోవచ్చునన్న ఆలోచనలలో ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నట్టుగా కనిపిస్తుంది. తనను గెలిపిస్తే ఆ ఊరికి ఆ వాడకి ఆ ప్రజలకు తానేం చేస్తానో చెప్పాల్సిన అభ్యర్థులు కనీసం ప్రజలకు వద్దకు వెళ్లకుండా కేవలం సోషల్ మీడియా పైనే ఆధారపడుతూ తమ దృష్టి అంతా ప్రత్యేకంగా ఆ ప్రాంత నాయకులపైనే పెడుతున్నట్టుగా స్పష్టమవుతుంది. ఇంతకాలం నమ్ముకున్న పార్టీని వీడి ఎన్నికల వేళలో జెండాలు మార్చే నాయకులను ఆ ప్రాంత ఓటర్లు నమ్ముతారో లేదో అన్నది 1000 డాలర్ల ప్రశ్నే. ఈ నేపథ్యంలో ప్రజల్ని మరిచి ఓటరు దేవుళ్ళను విస్మరించి నాయకులను పట్టుకొని నడవచ్చన్న అభ్యర్థుల అంచనాలు ఏం మేరకు నెరవేర్థాయో వేచి చూడాల్సి ఉంది. ఏదేమైనాప్పటికీ రాజకీయ నాయకులు అంటే ఇప్పటిదాకా గెలిచాకనే ప్రజలను విస్మరిస్తారనే వాదన బలంగా ఉండేది. దానికి భిన్నంగా గెలవకముందే ప్రజలతో పనేమి లేనట్టుగా ప్రధాన రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయిన్న చర్చ ప్రజల్లో జోరుగా వినబడుతుంది. ప్రజలను మరచి నాయకులను తలచి ఎన్నికల్లో బరిలో నిలిచే ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఏ విధమైన తీర్పిస్తారో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# ఎన్నికల్లో పోలింగ్ విధులు ర్యాండమైజేషన్ ప్రక్రియ

**962 పోలింగ్ కేంద్రాలకు**

**సిబ్బంది కేటాయింపు**

**జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా**

**నవతెలంగాణ పాల్వంచ**



శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే పిఒ, ఎపిఒ, ఓపిఒల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్టు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. గురువారం ఐడీఓసీ మినీ సమావేశపు హాలులో ఎన్నికల సంగం ఆదేశాల మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ జిల్లా పరిధి ఆధారంగా ఐదు నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు చేసినట్లు చెప్పారు. జూలూరుపాడుకు మన జిల్లా నుండి, అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వెంకటాపురం, వాజేడు మండలాలు, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు ములుగు, ఖమ్మం జిల్లాల నుండి సిబ్బందిని కేటాయింపు చేయనున్నట్లు చెప్పారు. మన జిల్లా పరిధిలో ఉన్న 962 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపుకు అన్ని శాఖల నుండి సేకరించిన సిబ్బంది జాబితా మేరకు కేటాయింపు చేస్తున్నామని చెప్పారు. అదనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5783 మంది జాబితాను మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగింది. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి మాస్టర్ ట్రైనర్స్ చే పిఒ, ఏపిఒ, ఓపిఒలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెన్ పవర్ మేనేజ్ మెంట్ అధికారి, డీఈఓ వెంకటేశ్వరచారి, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం అధికారి సుశీల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగ ప్రసాద్ పాల్గొన్నారు.



# ఆదివాసీ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- నూతన అటవీ పరిరక్షణ చట్టాన్ని రద్దు చేయాలి
- టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ బాబురావు

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**



ఆదివాసీ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, నూతన అటవీ పరిరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మిడియం బాబురావు అన్నారు. శుక్రవారం కొమరం భీం 83వ వర్ధంతి సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చిందని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 3ని ఆర్డినెన్స్ ద్వారా రూపకల్పన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమరం భీం జల్ జంగిల్ జమీన్ అంటూ ఆనాటి నిజం సర్కార్‌ని ఎదిరించిన గోండు వీరుడు స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆనాటివి ఆటవి శాఖ అధికారులు జరిపిన దాడుల్లో కొమరం భీమ్ తండ్రి మరణించిన అనంతరం 15 ఏండ్ల చిన్న వయసులోనే 1928 సంవత్సరం నుండి సామాజిక ఉద్యమం చేస్తూ ఆనాటి నిజం సర్కార్‌ని గడగడలాడించారు అని అన్నారు. మహా యోధుడు కొమరం భీమ్‌ను 1940 సంవత్సరంలో అదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో అతి దారుణంగా కాల్చి చంపిన ఆనాటి నిజం ప్రభుత్వం దుర్మార్గమైన ఘటన అని అన్నారు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం తరతరాలుగా అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీల సాగు చేస్తున్న వారందరికీ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి నిరుద్యోగులు అందరూ లక్షలాదిమంది ఉద్యోగులు కోసం ఎదురుచూస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. ఆదివాసి హక్కుల జోలికొస్తే కేంద్రాల్లో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికైనా ఆదివాసీల అందర్నీ ఐక్యం చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సున్నం గంగా, భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సోయం జోగారావు, కుంజా శ్రీను, కొర్స రవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్, ఇంటర్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఆర్‌సీఓ డేవిడ్ రాజ్

**నవతెలంగాణ-భద్రాచలం**



గిరిజన గురుకులాల్లో టెన్త్, ఇంటర్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఉత్తీర్ణత శాతం మరింత మెరుగయ్యేలా చర్యలు తీసుకోవటమే కాకుండా, అత్యున్నత మార్కులు సాధించేలా టీచర్స్, లెక్చరర్స్ దృష్టి సారించాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్‌సీఓ డేవిడ్ రాజ్ సూచించారు. భద్రాచలం గిరిజన గురుకులంను ఆయన శుక్రవారం సందర్శించి ప్రిన్సిపాల్, టీచర్స్, లెక్చరర్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన పిల్లలను తొందరగా పాఠశాలకు, కళాశాలకు వచ్చే విధంగా...సంబంధిత హౌస్ టీచర్స్ కృషి చేయాలని కోరారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి, మార్చిలో జరగనున్న టెన్త్, ఇంటర్ పరీక్షలకు ఇప్పటి నుంచే పిల్లలను సిద్ధం చేయాలని తెలియజేశారు. అటెండెన్స్ ఎప్పుడు 100శాతం ఉండాలని తెలిపారు. చదవని పిల్లల పట్ల, బాగా చదివే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, వారి విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. పోటీ పరీక్షలకు కూడా పిల్లలను సన్నద్ధం చేయాలని, ప్రణాళిక బద్ధంగా బోధించాలని పేర్కొన్నారు. తమ తమ విధులు పట్ల ఎవ్వరు నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. దసరా సెలవులు అనంతరం పాఠశాలలకు తమ పిల్లల్ని తీసుకొస్తున్న పేరెంట్స్‌తో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, లెక్చరర్స్, టీచర్స్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ

- కోటి సంతకాల సేకరణ
- ఏఐఏడబ్ల్యూ-బికేఎంయూ-డిహెచ్‌పిఎస్-కెవిపీఎస్

**నవతెలంగాణ-కొత్తగూడెం**



దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం డిసెంబర్ 4న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్యలు పిలుపు నిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం మంచికంటి భవన్‌లో రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయన్నారు. మనువాదాన్ని పెంచడం కోసం ఆర్ఎస్ఎస్, బిజెపి పనిచేస్తున్నాయని, రాజ్యాంగం కల్పించిన దళిత హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవడం కోసం డిల్లీకి తరలి రావాలని కోరారు. దేశంలో ఉన్న మొత్తం దళితులతో కోటి సంతకాల సేకరణ చేసి భారత రాష్ట్రపతికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు, విద్యావంతులు, మేదావులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ పలు తీర్మానాలు చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలి.జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి ఖర్చు చేయాలి. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలి. అంటరానితనం, కులవివక్ష నిర్మూలించాలి. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించాలి. దాడులు, హత్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. విద్య, వైద్యం కార్పోరేట్ ఆసుపత్రులలో రిజర్వేషన్ కల్పించాలి. భూమి లేని దళితులందరికీ 3ఎకరాల సాగు భూమి, ఇండ్లు ఇవ్వాలి. దళిత బందు దళితులందరికీ ఇవ్వాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష నిర్మూలనకు రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలి. విదేశీ చదువులకు అపరిమిత ఆర్థిక సాయం చేయాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు పంపిణీ చేయాలని పలు తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, డీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్నె రత్న కుమారి, కేవీపీఎస్ జిల్లా నాయకులు కొడిశాల రాములు, సీఐటీయూ నాయకులు భూక్యా రమేష్, రైతు సంఘం నాయకులు యు, నాగేశ్వరరావు, బి.చిరంజీవి, మామిడాల ధనలక్ష్మి, బరిగెల భూపేష్, మద్దెల విజయలక్ష్మి, బత్తుల వెంకటేశ్వర్లు, గడ్డం స్వామి, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.



# శిశువు మృతిపై డీఎంహెచ్ఓ ఆరా

**నవతెలంగాణ-చంద్రుగొండ**

మండలకేంద్రమైన చంద్రుగొండలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శిశువు మృతిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శిరిష ఆరా తీశారు. పీహెచ్సీని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. తిప్పనపల్లికి చెందిన సయ్యద్ ఫర్జాన అనే మహిళ కాన్పు నేపథ్యంలో శిశువు మృతి చెందిన విషయం విదితమే. ఈ ఉదంతంపై డీఎంహెచ్ ఓ శిరిష, స్థానిక డాక్టర్ తనుజను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సాధరణ కాన్పులు ప్రభుత్వాసుపత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చంద్రుగొండలో లక్ష్యాలను మించి కాన్పులు చేస్తున్నారన్నారు. శిశువు మృతి విషయంలో వైద్యపరంగా ఎలాంటి లోపం లేదన్నారు. శిశువు ఉమ్మనీరు తాగడం, తల్లికి నొప్పులు సక్రమంగా రాకపోవడంతోనే శిశువు మరణించినట్లు ఆమె తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే పాలేరుకు మోక్షం

- మీలో ఒక్కడైన కందాల ఉండటం మీ అదృష్టం
- నరంలేని నాలుక మారొచ్చు.. సత్యం మారదుగా..!
- బీఆర్ఎస్ రాకముందు పాలేరును కర్మానికి వదిలేశారు..
- ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- మీ పాలేరు బిడ్డను..మీలో ఒక్కడినైన నన్ను గెలిపించండి: కందాల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ కూసుమంచి:

కదా..? " అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు." బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలం జీళ్లచెరువులో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. ఇంటి మనిషులతో మాట్లాడినట్లు మాట్లాడే ఉపేందర్‌రెడ్డి లాంటి మనసున్న నాయకుడు ఉండటం మీ అదృష్టమన్నారు. భక్త రామదాసు ప్రాజెక్టుతోనే పాలేరుకు మోక్షం లభించిందన్నారు. నరంలేని నాలుక మారుతుంది కానీ సత్యం మారదు కదా..? అన్నారు. భక్త రామదాసు నిర్మాణంతో ఎకరం భూమి విలువ రూ.30, 40 లక్షలకు చేరిందన్నారు. ఎవరి వైఖరీ ఏంటో తెలుసుకుని ఓటేయ్యాలన్నారు. పదవుల కోసం పార్టీ మారుతున్నారని, మాటలు మార్చేటోళ్లకు ఓట్లేస్తే ప్రజలు ఓడుతారన్నారు. నీటి తీరువా, లోన్ కట్టలేదని తలుపులు గుంజుకుపోయే పరిస్థితి నుంచి రైతుబంధు స్కీంతో వ్యవసాయ స్థిరీకరణ జరిగిందన్నారు. రైతుల బాధలు తెలుసుకాబట్టి రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు. కావాల్సినన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టుపెట్టి జైలుకు పంపుతున్నామన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుంటే...టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు చాలంటున్నారు... మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం అన్నారు. బీఆర్ఎస్ వస్తే రైతుబంధు రూ.12వేల నుంచి రూ.16వేలకు పెంచుతామన్నారు. సిలిండర్ రూ.400కే ఇస్తామన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గానికి ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలు మంజూరు చేశామన్నారు.

### మీలో ఒక్కడినైన నన్ను గెలిపించండి: కందాల

" మీ పాలేరు బిడ్డను... ఒక్కో ఊరుకు పదిసార్లు వచ్చివుంటా... మీలో ఒక్కడినైన నన్ను గెలిపించండి.." అని బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి కోరారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించానన్నారు. పాలేరే నా ప్రపంచం...పాలేరు ప్రజలే నా గమ్యం అని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు వచ్చి మాయ మాటలు చెబుతున్నారు..వారి మాయలో పడొద్దన్నారు. తమ నాయకుడు కేసీఆర్ చెప్పినట్టు ఎన్నికలప్పుడే పార్టీ.. మిగతా సమయంలో రాజకీయాలు ఉండవన్నారు. ఇంటింటికి వచ్చి ఓటు అడిడే హక్కు తనకే ఉందన్నారు. నా సెల్ నంబర్ మీ అందరికీ తెలుసా..? అంటూ ప్రశ్నించారు. డబ్బు లేదని చదువు ఆపకుండా సహాయ పడతానన్నారు. నియోజకవర్గంలో రూ.120 కోట్ల విలువైన దళితబంధు యూనిట్లు మంజూరు చేశామని, నియోజకవర్గంలో దళితులందరికీ దీనిని వర్తింపజేయాలని సీఎంను కోరారు. నియోజకవర్గంలో రెండు కొత్తమండలాలు ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సభలో బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, దేశపతి శ్రీనివాస్, మధుసూదనాచారి, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### ఎండవేడిమిలో...

సభా ప్రాంగణంలో ఎండవేడిమితో సభికులు ఇబ్బంది పడ్డారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 1 గంటకు రావాల్సిన కేసీఆర్ 3 గంటలకు వచ్చారు. రెండు గంటలపాటు జనం చెట్ల నీడలో సేద తీరారు. కొందరు హైవే అండర్‌బ్రిడ్జి కింద తలదాచుకున్నారు. మీటింగ్ సమయానికి బయలుదేరి వెళ్లారు. కారణాలు తెలియదు గానీ సభకు ముందురోజు ఏర్పాటు చేసిన షామియానాలు ఆ తర్వాత తొలగించారు. ఎండలో ఇబ్బంది పడుతున్న జనాన్ని చూసి కేసీఆర్ 'నాకు ఓ శిఖా అయితే ఉందంటూ' ఎండలో సభికులు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు.

## హస్తం' సెకండ్ లిస్టులో ముగ్గురు

- పాలేరు పొంగులేటి, ఖమ్మం తుమ్మల, పినపాక పాయం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ రెండో జాబితా శుక్రవారం వెలువడింది. 45 మందితో కూడిన ఈ జాబితాలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురికి చోటు లభించింది. పాలేరు నియోజకవర్గం నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక నుంచి పొంగులేటి అనుచరుడు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్లు ఖరారయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాలకు గాను మొత్తం ఐదుగురు అభ్యర్థులు ఖరారయ్యారు. మొదటి జాబితాలో మధిర నుంచి మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య పేర్లు వెలువడిన విషయం విదితమే. గత నెల 21వ తేదీనే పాలేరు, ఖమ్మం అభ్యర్థులు ఎవరనే దానిపై 'నవతెలంగాణ' కథనంలో ఉటంకించడం గమనార్హం.

## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు

- వానాకాలం ధాన్యం కొనుగోలు చేపట్టాలి
- జిల్లాలో రెండు లక్షల మెట్లు ధాన్యం అంచనా
- 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- వ్యవసాయ అధికారులకు కలెక్టర్ అదేశం

నవతెలంగాణ-పాల్వంచ

టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై చెక్ లిస్ట్ జారీ చేస్తామని ఆ ప్రకారం ఏర్పాటు చేసి ధృవీకరణ నివేదిక అందజేయాలని చెప్పారు. కౌలు రైతుల ధాన్యం ముక్యానికి మండల వేసే అధికారులు ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని చెప్పారు. జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉండదన్న నియంత్రణకు సరిహద్దుల్లో చెక్పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతిష్టనిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజు కా రోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని, దిగుమతిలో జాప్యం జరగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు సిబ్బంది పూర్తి శాల సందర్భంగా ఉండాలని చెప్పారు. ధాన్యం విక్రయాలు నిర్వాణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందుల గురిచేస్తే సెంటర్ ఇన్చార్జి పైన మిర్రల పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చినప్పుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెట తెచ్చుకోవాలని చెప్పారు. తీసుకున్న రైతులు వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలని చెప్పారు. తనఖీ చేసి సేల్స్ వేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్ఓ మధుసూదన్ రాజు, పౌరసర సంస్థ మేనేజర్ త్రినాథ్, సరఫరాల అధికారి, రుక్మిణి, డీసీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, జిసిసి మేనేజర్ విజయ్ కుమార్, తనికెళ్ళకొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆనందరావు పాల్గొన్నారు.

# గూడెంలో వీడని ఉత్కంఠ

- అభ్యర్థుల ఎంపికలో ప్రతిపక్షాల ఎత్తుగడలు
- కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం
- ప్రచారంలో దూసుకుపోతున్న కారు
- సీపీఐతో పొత్తే కాంగ్రెస్‌కు చిక్కు ముడి

నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏకైక జనరల్ సీట్ అయినా కొత్తగూడెం నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపిక ఉత్కంఠంగా మారింది అధికార పార్టీ రెండు నెలల ముందే అభ్యర్థులు ప్రకటించి గ్రామాల్లో ప్రచారం చేపడుతున్న ప్రధాన ప్రత్యక్ష పార్టీలైన కాంగ్రెస్ బిజెపి ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠత చోటు చేసుకుంటుంది. కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గం ఓటర్లు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న జాతీయ రాజకీయాల దుష్ట ఆ పార్టీ సిపిఐతో పొత్తు పెట్టుకోవడమే కాంగ్రెస్‌కు ఈ నియోజకవర్గంలో చిక్కుముడిగా మారింది. కాంగ్రెస్ పార్టీ శుక్రవారం పాటించిన రెండు విడత అభ్యర్థిలో కొత్తగూడెం నియోజకవర్గం ప్రకటించే పోవడంతో కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర నిరోత్సాహం చోటు చేసుకుంటుంది. మొదటినుంచి పొత్తులతో కొరకరాని కొయ్యగా మారింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం సీటుపై పట్టు వీడకుండా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ మాత్రం గెలిచే సీటును సిపిఐ పార్టీకి కేటాయించడంలో నల్లగుల్లాలు పడుతున్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ గాలి రాష్ట్రంలో విపరీతంగా పెరగడం సర్వేలన్నీ కాంగ్రెస్ అనుకూలంగా రావడం అందరి చూపు ఆ పార్టీ వైపు మళ్ళింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా హేమా హేమీలు కాంగ్రెస్‌లో చేరికలతో బారులు తీరుతున్నారు. కొత్తగూడెంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తుంది. ఈ క్రమంలోనే సిపిఐకి సీటు కేటాయించడంలో పలుమార్లు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. చివరి వరకు సిపిఐకి సీటు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ఒకవేళ మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీని ఆశ్రయిస్తే అతనికి సీటు కేటాయించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గ రాజకీయ అంచనాల ప్రకారం ఈ నియోజకవర్గంలో హస్తం గుర్తుని ఓటర్లు ఆదరిస్తారని గత ఎన్నికలు రుజువు చేశాయి. ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సైతం కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం విధితమే. సిపిఐ అభ్యర్థిగా సేటును ఆశ్రయిస్తున్న కూనంనేని సాంబశివరావు గత ఎన్నికల్లో బరిలో దిగి ఐదో స్థానం రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు సీటు కేటాయించడంలో ఉత్సాహం చూపడం లేదు. ఏది ఏమైనా నియోజకవర్గలో మాత్రం కాంగ్రెస్ వైపే ముగ్గు చూపుతున్నట్లు రాజకీయ శ్రేష్ఠకులు చెప్తున్నారు. రాజకీయ పరిశీలకులు సైతం కొత్తగూడెం సీటు కాంగ్రెస్ కేటాయిస్తే విజయం తధ్యమంటున్నారు.





## రోడ్డు ప్రమాదం జరగడం బాధాకరం

- మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కందాళ

నవతెలంగాణ-కూసుమంచి

కేసీఆర్ సభకు వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన అల్లి అనసూర్య మృతదేహాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సందర్శించి నివాళ్లర్పించారు. బాధిత కుటుంబాలకు పెద్ద కొడుకులా అండగా ఉంటానని, అన్ని విధాలుగా వ్యక్తిగతంగా ఆదుకుంటానని బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుప( తికి, కిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, అధైర్య పడవద్దని, నేనున్నానని భరోసా కల్పించారు.

## ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-అశ్వాపురం

వస్తున్న టాక్టరు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా శ్రీధర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు ఒకేసారి చనిపోవడంతో మొండికుంట గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి

- **లక్ష సాధనలో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవు**
- **కలెక్టర్ ప్రియాంక అలా**

**నవతెలంగాణ-పాల్వంచ**



సాంప్రదాయ పంటల సాగును విడనాడి రైతులు పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఉద్యాన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో ఫామ్ ఆయిల్ లక్ష్యం మేర సాగు చేపట్టేందుకు ఉద్యాన వ్యవసాయ గోద్రెజ్ ఆయిల్ పెయిడ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ మాసం వరకు 8400 మొక్కలు నాటాల్సి ఉండగా 7147 మొక్కలు నాటామని మిగిలిన 1253 మొక్కలు ఈ నెలాఖరు వరకు నాటే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేపట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించి సమర్థం చేయాలని అన్నారు. పామాయిల్ పంట సాగులో అంతర పంటలు సాగు చేపట్టేందుకు అవకాశం ఉన్నందున పామాయిల్ సాగు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. లక్ష సాధనలో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని, రానున్న నెల రోజుల్లో ప్రగతి పరిశీలన తదుపరి బదిలీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రైతులు ఆసక్తి చూపడం లేదని చెప్పిన సమాధానం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా అందజేయాలని ఆదేశించారు. విధుల పట్ల అంకితభావం ఉండాలని కారణాలు చెప్పడం సరికాదని ఆగ్రహ వ్యక్తం చేశారు. లక్ష సాధనలో జీరో ఉన్న క్లస్టర్స్ జాబితా అందజేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తే ప్రగతి వస్తుందని ఆసక్తి కనబరచకపోతే ప్రగతి ఎలా వస్తుందన్నారు. మీరు పట్టించుకోకపోవడం వల్లే ఇలా జరుగుతుందని పట్టించుకోవడం మానేశారని గోద్రెజ్ కంపెనీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతర పర్యవేక్షణ చేయాలని ప్రగతి రావాలని చెప్పారు. రైతులకు మేలు జరుగుతుందని అట్టి సమాచారం ప్రతి రైతుకు చేరాలని చెప్పారు. క్రాఫ్ట్ బుకింగ్ చేయాలని వేశాధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జీలుగు మరియన్న, వ్యవసాయ ఉద్యాన అధికారులు, ఆయిల్ ఫేడ్, గోద్రెజ్ కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకం దారులుపై దాడులు

**నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి**




ఎన్నికల కోడ్ అమలలో ఉండటంతో మండలంలో అన్ని గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహకులుపై బైండొవర్ కేసులు నమోదు చేసిన మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో కొత్తగూడెం ప్రోహిబేషన్, ఎక్సైజ్ అధికారులు మండలంలో రాజపురం, అబ్బుగూడెం, మర్రిగూడెం, పెంట్లం, బుచ్చన్నగూడెం, అన్నపురెడ్డిపల్లి, నామవారం గ్రామంలో ప్రోహిబేషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయశ్రీ, సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు చేసి పలువురు పై కేసు నమోదు చేశారు. వారి దగ్గర నుండి 131 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ మండలంలో అక్రమంగా బెల్ట్ షాపులో మద్యం అమ్మినట్లు అయితే వారిపై చట్టరీత్య కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో కిరణ్, రజిత, మౌనిక పాల్గొన్నారు.

## ఫలాలు మానవునికి ఆరోగ్యకరమైన ఆహారం

- **వండి తినే ఆహారం అనారోగ్యాలకు మూలం**
- **11 రోజులు నియమంగా పండ్లను ఆహారంగా స్వీకరించాలి**
- **ప్రకృతి ప్రేమికులు, ఫ్రూటేరియన్ షేక్ మహమూద్ పాషా**

**నవతెలంగాణ-ఆళ్ళపల్లి**



మానవుడు ప్రకృతిలో లభించే స్వచ్ఛమైన అన్ని పండ్లను ఆహారంగా భావించి ప్రతిరోజూ స్వీకరిస్తే నిజమైన ఆరోగ్య స్థితిని స్వయంగా గ్రహించగలడని ప్రకృతి ప్రేమికులు, విజనరీ, ఫ్రూటేరియన్, మండలంలోని జాకారం గ్రామం ఎంపీపీఎస్ హెచ్.ఎం షేక్ మహమూద్ పాషా తెలిపారు. ఆయన అభిప్రాయాలు నవతెలంగాణ ప్రతినిధితో పంచుకున్నారు. అవి వారి మాటల్లోనే.. 'మానవులు ఆరోగ్యానికి అవసరమైన సరియైన ఆహార అవగాహనను కలిగి ఉండకపోవడమే ప్రస్తుత రోజుల్లో అధిక సంఖ్యలో అనుభవిస్తున్న సమస్త రోగాలకు ప్రధాన కారణం. ఆహారం కాని దానిని మనిషి ఆహారంగా స్వీకరిస్తున్నాడు. ఆరోగ్యం కావాలంటే శరీరానికి కావల్సిన సరైన ఆహారం తీసుకోవాలి. నిజానికి మానవుడు శరీరానికి కావాల్సింది తినకుండా, తన మనసుకు నచ్చింది తింటున్నాడు. వాటి వల్లే మనిషికి రోగాలు వస్తున్నాయి. అనాదిగా మానవుడు ప్రకృతి నుండి లభించే ఫలాలనే ఆహారంగా స్వీకరించేవాడు. కాలక్రమేణా ప్రకృతిలో మార్పులకు అనుగుణంగా మానవుడు ఓ ప్రాంతంలో ఉన్నప్పుడు ఆ సీజన్లో లభించే పండ్లను మాత్రమే ఆహారంగా స్వీకరించాడు. సీజన్ మారినప్పుడు వేరే ప్రాంతానికి వలస వెళ్లడం చేశాడు. పండ్లు ఎక్కువ కాలం నిల్వ ఉండకపోవడం, తదితర కారణాలతో ఎక్కువ కాలం నిల్వ ఉండే ఆహారాన్ని ఎలా తయారు చేయాలనే ఆలోచనలో పడ్డాడు మానవుడు. దానికి పరిష్కారంగానే వ్యవసాయాన్ని కనిపెట్టాడు. ఇలా మానవుడు తన ఆహార పంథాను వివిధ పరిస్థితులకు, కాలాలకు అనుగుణంగా మార్చుకున్నాడు. అది కాస్తా నేటి సమాజంలో మనిషి పూర్తిగా తన జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకునే ఆహారాన్ని తయారు చేసుకుని, ఇటు మానవాళికి అటు ప్రకృతికి అత్యంత వినాశకారిగా మారిపోయాడు.

ఎందరో మహానుభావులు(శాస్త్రవేత్తలు) తమ జీవితాలను ఫణంగా పెట్టి మానవ శరీరానికి శ్రేష్టమైన, ఆరోగ్యకరమైన ఆహారం.. ప్రకృతి సహజ సిద్ధంగా 6 రుతువుల క్రమంగా ఆయా చెట్ల నుంచి లభించే ఫలాలని గ్రహించారు. సగటు మనిషి ఫలాలను తినడం లేదనే విషయం మేధావులు తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో చాలామంది ప్రకృతిని అర్థం చేసుకున్న మనుషులు (వైద్యులు సైతం) తమ ఆహారంలో ఏదో ఒక పూట పండ్లను తినడం, ఇతరులకు తినమని చెప్పడం మనం చూస్తున్నాం. ఇలా పండ్లు మాత్రమే తిని నిత్య జీవితంలో అత్యద్భుతమైన, ఆరోగ్యకరమైన శరీర మార్పులను వారు గమనించారు. ఒక నెల రోజులు పూర్తిగా పండ్లను మాత్రమే ఆహారంగా స్వీకరిస్తే, ఆ మనిషి శరీరం అద్భుతమైన స్వేచ్ఛను, అనుభూతిని పొందుతుంది. వండిన ఆహారమే మానవాళి వినాశనానికి మూలం. ఎంత తక్కువ వండిన ఆహారాన్ని భుజిస్తే అంత ఆరోగ్యకరమైన జీవితాన్ని మానవులు పెంచుకుంటారు. నిజంగా ఆరోగ్యం కావాలనుకునే వారు ఒకసారి నియమంగా 11 రోజుల పాటు పండ్లను ఆహారంగా తిని చూడాలి. మార్పు వారికే అర్థమవుతుంది. ఒక పనిని మనం చేసి, అర్థం చేసుకుని, అనుభవించినప్పుడే అది మన సొంతమవుతుంది.

## పోలీసుల అదుపులో ఉన్న వాహనాలు

- **సరైన పత్రాలు చూపించి పొందాలి**

**నవతెలంగాణ-కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 307 ద్విచక్ర వాహనాలు, 17 కార్లు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ వాహనాల అధికారి (ఎంటిఓ) ఓ.సుధాకర్ తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను పొందవచ్చునని శుక్రవారర ప్రకటనలో వెల్లడించారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పోంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి సూచనల ప్రకారం ఈ అన్క్లెయిమ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు. కావున ఇట్టి వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గ్రామాల అభివృద్ధి

**నవతెలంగాణ-పినపాక**

గ్రామపంచాయతీ విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలో పలు గ్రామపంచాయతీలో ఆయన పర్యటించారు. పల్లె ప్రకృతి వనంలతో పాటు రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించి, మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. వైకుంఠధామంలను, డంపింగ్యార్డ్లో కంపోస్టు తయారీ, నర్సరీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేసుకొని బాధ్యతగా పని చేస్తే గ్రామాల్లో పనులు బాగా జరుగుతాయన్నారు. ఇంటికి మంచినీటిని సరఫరా చేసే వాటర్ ట్యాంకర్ లలో క్లోరినేషన్ సైతం చేసామని తెలిపారు. డ్రై డే ఫ్రైడే పనుల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాలు చూసి ఓర్వలేకే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు

- **బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి**

**నవతెలంగాణ-ఇల్లందు**

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ముఖ్యంగా రైతుబంధు పథకాన్ని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాత బస్టాండ్ వద్ద పట్టణ ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులకు మేలు చేసే పథకాల మీద వరుసగా విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి మీద ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇంఛార్జి సుదీర్ తోట్ల, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, సీనియర్ నేత లాల్ సింగ్ నాయక్, పార్టీ ఎస్సీ సెల్ ఇంచార్జ్, దళితరత్న మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ రాష్ట నాయకులు హర్సింగ్ నాయక్**

**నవతెలంగాణ-ఇల్లందు**

నవంబర్ 1న ఇల్లందు మండలం సిరిమల శ్రీ వద్ద జరగనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హర్సింగ్ నాయక్ కోరారు. నియోజక వర్గం బయ్యారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. బయ్యారం మండలం తరపున పదివేల జనాభాని తరలించాలని అన్నారు. అనంతరం 12 ఎంపీటీసీ పరిధిలో ఇన్చార్జిలని నియమించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వైస్ ఎంపీపీ తతా గణేష్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

**నవతెలంగాణ-మణుగూరు**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు సమస్యలతో బాధపడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ 2008లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభమై ఎంతమందో విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దందన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపరంగా ఉండే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పుడు సమస్యలతో సతమతమవుతుందని అన్నారు. 2018లో చార్జి తీసుకున్న ప్రిన్సిపాల్ విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదని, సమస్యలను పరిష్కరించడంలో పూర్తి వైఫల్యం చెందుతున్నాడని అన్నారు. కళాశాలలో డ్రింకింగ్ వాటర్ లేక సంవత్సరం నుండి విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధ్యాపకులు కూర్చోవడానికి చైర్స్ లేవని, రిజిస్టర్స్, బీరువాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రాండ్స్ మొత్తం ఏమవుతున్నాయని దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాల్సి వస్తుందని వారన్నారు. సుమారు 448 మంది విద్యార్థులు ఉంటున్న పర్యవేక్షణ లోపంగా ఉందని, అందులో భాగంగానే దొంగలు పడుతూ కళాశాల రూములకు కిటికీలను దోచుకోబోతున్నారని, గతంలో కంప్యూటర్స్ను కూడా పట్టుకుని వెళ్లారని ప్రిన్సిపాల్ పూర్తి నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్, పై అధికారులు కూడా స్పందించాలని లేని పక్షంలో ప్రజా సంఘాలు, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద పోరాటాలు చేస్తామని అన్నారు.



## ప్రతి వంద మందికి ఒక బూత్ కమిటీ సభ్యుడిని నియమించాలి

**నవతెలంగాణ-జూలూరుపాడు**

ప్రతి వంద మందికి బక బూత్ కమిటీ సభ్యుడిని నియమించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారివారిగూడెం గ్రామంలో బూత్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ సభ్యులకు దశ దిశ నిర్దేశం చేస్తూ ప్రతి వంద మందికి ఒక బూత్ కమిటీ సభ్యుడుని నియమించాలని, ప్రతి గడపకు కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మన పార్టీ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా కళావతి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యదళ్ళపల్లి వీరభద్రం, పోలుదాసు కృష్ణమూర్తి, మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు, మాజీ ఎంపీపీ చిట్టిబాబు, దుద్దుకూరి నాగేశ్వరావు, చాపలమడుగు రామ్మూర్తి, భుక్యా సేవ్య, నాగేశ్వరరావు, నిమ్మటూరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్‌కి నివాళులు

**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**

భద్రాచలం ఆదివాసీ సమితి కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత మార్కెట్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కృష్ణ దొర, అడ్వకేట్ పాయం రవి వర్మ, సలహాదారు పూనెం వీరభద్రం, సభ్యులు చిచ్చడి సత్యనారాయణ మూర్తి, ఇరపా శ్రీనివాస్, ఇర్ప శ్రీనివాస్ వర్మ, మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొండ్రు సుధారాణి, వట్టం కమల, సోయం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా ఘటనకు...

# బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహించాలి



- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- అనసూర్య మృతదేహాన్ని సందర్శించి నివాళి
- బాధిత కుటుంబానికి రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్

**నవతెలంగాణ -కూసుమంచి**

మండలంలోని నాన్ తండాలో శుక్రవారం జరిగిన ట్రాక్టర్ బోల్తా ఘటనకు బీఆర్ఎస్ పార్టీనే నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన అనసూర్య మృతదేహాన్ని కూసుమంచిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడి ఖమ్మం లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని యువనేత పొంగులేటి హర్షరెడ్డితో కలిసి పరామర్శించారు. రక్తమోడిన శరీరాలతో, తీవ్రగాయాల బాధతో రోధిస్తున్న వారితో పాటు ఆవేదన వ్యక్తం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనపై పొంగులేటి శీనన్న కలత చెందారని, పలుమార్లు ఇక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని, ఖమ్మం వచ్చాక స్వయంగా ఆయనే వారిని కలిసి పరామర్శిస్తారని తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రజా ప్రతినిధులు, సీఎం స్పందించకపోవడం సరికాదన్నారు. అందరూ ధైర్యంగా ఉండాలని, పూర్తిగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఘటనకు బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహిస్తూ చనిపోయిన అనసూర్య కుటుంబానికి రూ. 50లక్షలు, క్షతగాత్రులు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి, జొన్నల గడ్డ రవి, తమ్మినేని నవీన్, హఫీజ్, బారి వీరభద్రం, సుధాకర్ రెడ్డి, మంకెన వాసు, మదాసు ఉపేందర్, రామిరెడ్డి, మనోహర్, జనార్ధన్ గౌడ్, మచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.

# గూండాల అరాచకాలను, దాడులను అడ్డుకుంటాం

- కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

**నవతెలంగాణ-బోనకల్**



కాంగ్రెస్ గూండాల దాడులను, అరాచకాలను, అక్రమాలను సీపీఐ(ఎం) అడ్డుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ గూండాల దాడిలో గురువారం రాత్రి గాయపడిన సీపీఐ(ఎం) కార్యకర్తలను, వారి కుటుంబాలను శుక్రవారం పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్‌తో కలిసి పరామర్శించారు.

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన ఎర్రబోయిన నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ గూండాల, అరాచక వాదుల రాళ్ల దాడిలో ఇంటి అద్దాలు పగిలిపోయిన పుచ్చకాయల బలరాజు, వల్లంకొండ సురేష్, రాచబంటి రుక్మిణి ఇళ్లను, గాయపడిన వారిని పరామర్శించి జరిగిన సంఘటన తెలుసుకొని ధైర్యం చెప్పారు. కళ్యాణపు కిరణ్ మెడికల్ షాప్‌లో గల సీసీ కెమెరాలు పగలగొట్టి సైడ్ డ్రైనేజీలో పడేసిన రెండు సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులు ఉమ్మనేని రమేష్ తమ ఇళ్లపై రాళ్లతో దాడులు చేసిన తీరును వారికి వివరించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవిందాపురం ఎల్ గ్రామంలో సర్పంచ్ ఉమ్మనేని బాబు, అతని కుమారుడు ఉమ్మనేని రమేష్ కనకదుర్గమ్మ అమ్మవారి పేరుతో పథకం ప్రకారం చింతకాని, మధిర, వైరా మండలాల నుంచి అరాచక వాదులను గ్రామంలోకి తీసుకువచ్చి సీపీఐ(ఎం) నాయకుల, కార్యకర్తలపై, వారి ఇళ్లపై రాళ్ల దాడులకు పాల్పడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అరాచకాన్ని పెంచి పోషిస్తున్నారని, ఈ అరాచకాన్ని సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అన్యాయాలు, అక్రమాలు, ఇసుక దందాలు, అరాచకాలు చేస్తున్న ఉమ్మనేని బాబు, రమేష్‌లను కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించటం బాధాకరమన్నారు. వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బయట గ్రామాల నుంచి రౌడీలను, గుండాలను తీసుకువచ్చి విచ్చల విడిగా మద్యం పోయించి విచక్షణారహితంగా సీపీఐ(ఎం) కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించటం బాధాకరమన్నారు. గూండాల దాడిలో తీవ్రంగా గాయపడిన ఎర్రబోయిన నాగేశ్వరరావు పరిస్థితి ఆందోళన కరంగా ఉందన్నారు. ఈ దాడులకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అరాచకాలను అంతం చేయడానికి అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గతంలో గోవిందాపురం గ్రామంలో హత్యలకు, దాడులకు, అరాచకాలకు పాల్పడిన వారికి ఏ గతి పట్టిందో అదే గతి ఈ అరాచక వాదులకు పడుతుందని హెచ్చరించారు. సీపీఐ(ఎం) గత నాలుగు సంవత్సరాలు కాలంగా ఎంతో ఓపిక పడుతున్నా ఉమ్మనేని బాబు అతని తనయుడు రమేష్ అరాచకాలు పెరిగిపోతు న్నాయ న్నారు. శాంతియుత వాతావరణం నెలకొల్పటానికి సీపీఐ(ఎం) కృషి చేస్తున్నా కాంగ్రెస్ గూండాలు మాత్రం దాడుల మీద దాడులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం వెంటనే సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సీపీఐ(ఎం) నాయకులు ఏడు నూతల లక్ష్మణ్‌రావు, కళ్యాణపు బుచ్చయ్య, బండి చంద్రావు, కళ్యాణపు శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన బాధితుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వరరావు పరిస్థితి విషమం**

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన ఎర్రబోయిన నాగేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తలకు శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాడు. కానీ పరిస్థితి విషమంగానే ఉంది.

**గోవిందాపురం ఎల్ గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తు**

వైరా ఏసీపీ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు గోవిందాపురం(ఎల్) గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మధిర సీఐ జానొట్ వసంత కుమార్, బోనకల్ ఎస్సై బొల్లెద్దుల సాయికుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి వీధులలో పోలీసులు పహారా తిరుగుతున్నారు.



# తుమ్మల విస్తృత ప్రచారం

- జనం నుండి అనూహ్య స్పందన
- కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్
- ప్రముఖులను కలిసి మద్దతు

**నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్**



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 31 వ డివిజన్ గడప గడపకు కాంగ్రెస్ పేరుతో ప్రజల్లోకి అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పంపింగ్ వెల్ రోడ్ గ్రైన్ మార్కెట్ రోడ్, సుందరయ్య నగర్ మైసమ్మ గుడి రోడ్డులో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల ప్రచారం జోరుగా సాగించారు. తొలుత డివిజన్ మహిళలు తుమ్మలకు స్వాగతం పలుకుతూ మంగళహారతులు పట్టారు. అనంతరం తుమ్మల వెంట వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు నడుస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమర్తపు మురళి, కొప్పెర ఉపేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, డివిజన్ నాయకులు బాణాల లక్ష్మణ్, డీజే లక్కీ, యూత్ దేవత్ శంకర్‌నాయక్, దివ్య ,లక్ష్మీనారాయణ, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

**విజయ్ కుమార్‌కి తుమ్మల నివాళి**

ఖమ్మం నగరం టీడీపీ సీనియర్ నాయకులు గద్దె విజయ్ కుమార్ అకాల మరణం చెందడంతో వారి మృతదేహాన్ని గోపాలపురం లోని వారి ఫ్యాక్టరీ దగ్గర మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు.

**మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్‌ని కలిసిన తుమ్మల**

ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్‌ని వారి ఇంటికి వెళ్లి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

**బొమ్మ రాములుని కలిసిన తుమ్మల**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39వ డివిజన్‌లో ఉంటున్న సీనియర్ నాయకులు బొమ్మరాములు నివాసానికి వెళ్లి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. అనంతరం బొమ్మరాములు కుటుంబ సభ్యులని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని తుమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పెర ఉపేందర్, నాయకులు షేక్.ఇమామ్, మడూరి సైదారావు, జానీ మియా, గౌస్ పాషా, శ్రీను, ఆనంద్, సాధు రమేష్ రెడ్డి, జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలకు బిఆర్ఎస్ అండా : సండ్ర

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**నవతెలంగాణ-కల్లూరు**

బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఆపద సమయంలో ఆదుకునేందుకే ప్రతి ఒక్కరికి రెండు లక్షలు ఇన్సూరెన్స్‌ని చేసే బాధ్యత పార్టీ తీసుకోవడంతో కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పట్నంలోని అంబేద్కర్ నగర్ చెందిన బీరవల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కట్టినందుకుగాను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంకటమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, లక్కినేని రఘు, పేడకండి రామకృష్ణ, కాటమనేని వెంకటేశ్వర్లు, ఎస్.కె కమ్లి తదితరులు ఉన్నారు.